సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 25 । జూన్ । 2023



31.841 టీఎంసీల నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 31.841 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయంలో 92.092 మీటర్ల నీటి మట్టం ఉంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.60,270
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా) -	రూ.5,413
3 శాతం జీఎస్టీతో.. -	రూ.5,575
నవర (8 గ్రా) -	రూ.44,600

వాతావరణం

గరిష్టం/కనిష్టం 35.3 /29.5

శనివారం గాలిలో తేమ 53 శాతం ఉంది. ఆదివారం ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. చల్లటి గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

సమగ్రశిక్షలో సర్టిఫికెట్ వెరిఫికేషన్



నెల్లూరు(టౌన్): స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం సమగ్రశిక్షలో ఖాళీ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను అధికారులు పరిశీలించారు. మొత్తం 112 మంది దరఖాస్తు చేసుకోగా 72 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను అధికారులు పరిశీలించారు. వీరిలో 58 మందిని అర్హులుగా అధికారులు తేల్చారు. ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేజీబీవీ గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి మమత ఆధ్వర్యంలో నిర్వహించారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు



లలితమ్మ (ఫైల్)

నెల్లూరు(అర్బన్): నవాబుపేటకు చెందిన లలితమ్మ(70) తన నివాసంలో శుక్రవారం మృతిచెందారు. కుటుంబసభ్యుల అంగీకారంతో ఆమె నేత్రాలను ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నేత్రదాన మోటివేటర్ బాలాజీసింగ్, ఎల్వీ ప్రసాద్ ఐ టెక్నీషియన్ లాలేష్ సేకరించారు. లలితమ్మ నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరికి చూపు లభించింది. నేత్రదానం చేయాలనుకునే వారు 99481 64781, 93471 11033 నంబర్లను సంప్రదించాలని బాలాజీసింగ్ కోరారు. చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ ఇన్‌చార్జి సుధీర్ సమాచారం మేరకు నేత్ర సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

బ్యాంకుల భాగస్వామ్యం తప్పనిసరి



జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

- కలెక్టర్ ఎం.హరినారాయణన్
- జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ

నెల్లూరు(దర్గామిట్ట): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరులో ప్రైవేట్ బ్యాంకులు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం నిర్వహించారు. తొలుత గత సంవత్సరం జిల్లాలో సాధించిన బ్యాంకింగ్ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని తెలిపారు. కౌలు రైతులకు, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు విరివిగా రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడాలన్నారు. అలాగే జగనన్న తోడు, చేయూత, సున్నా వడ్డీ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు తోడ్పాటును అందించాలన్నారు. నెల్లూరు నగర పరిధిలోని వెంకటేశ్వరపురం టిడ్కో ఇళ్ల ఆవాస పరిధిలో బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ స్టాండప్ ఇండియా పథకం ద్వారా పేద ప్రజలకు సహాయం అందించేందుకు బ్యాంకులు ముందుకురావాలన్నారు. తదుపరి 2023–24 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో కెనరా బ్యాంక్ ఆర్ఎం నాగరాజు, నాబార్డు డీడీ ఎం.రవిసింగ్, డీఆర్‌డీఏ, మెప్మా, ఏపీఎంఐపీ పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, శ్రీనివాసులు, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ జేడీలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుధాకర్‌రాజు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా 'జగనన్నకు చెబుదాం'

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలను సత్వరం పరిశీలించి నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి శనివారం ఉదయం వెలగపూడి సచివాలయం నుంచి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూహక్కు, రీ సర్వే, ప్రభుత్వ భవనాల నిర్మాణాల పురోగతి, జగనన్నకు చెబుదాం.. తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ ఎం.హరినారాయణన్ పాల్గొని జిల్లాలో జరుగుతున్న రీ సర్వే, ప్రభుత్వ భవనాల నిర్మాణాల పురోగతి, జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు వివరాలను సీఎస్‌కు వివరించారు. జిల్లాలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి సంబంధించి రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ, పురపాలకశాఖ, హోంశాఖలకు సంబంధించిన అర్జీలు వస్తున్నాయని, వీటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రీ ఓపెన్ అయిన గ్రీవెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్, సీఎస్‌కు వివరించారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాల కింద చేపట్టిన నూతన గ్రామ, వార్డు సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ ఆర్.కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, డీఆర్వో వెంకటనారాయణమ్మ, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీఓలు మలోల, శీనానాయక్, కరుణకుమారి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈలు అశోక్ కుమార్, రంగవరప్రసాద్, గంగాధర్, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు, డ్వామా పీడీ వెంకటరావు, సీపీఓ ఎస్.రాజు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.హరినారాయణన్ తదితరులు



మాట్లాడుతున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, పక్కన రాజారెడ్డి

ఉదయగిరి అభివృద్ధికి నిరంతరం కృషి

- రాజారెడ్డి పరిచయ కార్యక్రమంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

ఉదయగిరి/ఆత్మకూరు రూరల్: ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి మేకపాటి కుటుంబం 40 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తోందని, ఇకపై కూడా తమ కుటుంబం అదే పంథాలో ముందుకుసాగుతుందని నెల్లూరు మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి తెలిపారు. మర్రిపాడు మండలంలోని తన స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో శనివారం సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి(రాజారెడ్డి)ని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ నేతలకు, ముఖ్య కార్యకర్తలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో ఉదయగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన తాను ఉదయగిరిలో డిగ్రీ కాలేజీ, అనేక చోట్ల హైస్కూళ్ల ఏర్పాటుకు కార్పస్ ఫండ్ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కూడా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. అయితే కొన్ని దుష్టశక్తులతో కలిసి భవిష్యత్తును నాశనం చేసుకున్నారని, అలాంటి పరిస్థితి రానున్న రోజుల్లో తమ కుటుంబసభ్యుల నుంచి రాదని హామీ ఇచ్చారు. మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరులకు సాగునీరు అందించేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వెలిగొండ, సోమశిల హైలెవల్ కెనాల్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. రాబోవు మూడేళ్లలో ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా నీటిపారుదల ప్రారంభమవుతుందని తెలిపారు. ఉదయగిరిలో వ్యవసాయ కాలేజీ ఏర్పాటుకు సొంత ఆస్తులు ఇచ్చామని, త్వరలో అది విశ్వవిద్యాలయంగా మారుతుందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని, అయితే ఎల్లో మీడియా, టీడీపీ నేతలు మాత్రం ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు. 2024లో ఆయనే మరలా సీఎం కావడం తథ్యమన్నారు. ఆత్మకూరులో విక్రమ్‌రెడ్డి ప్రజలతో మమేకమై వారి అభిమానాన్ని పొందుతున్నారని, అలాగే ఉదయగిరిలో ప్రజల అభిమానాన్ని పొందాలని రాజారెడ్డికి సూచించారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ తనకు సహకారం అందించాలని కోరారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని తెలిపారు. వచ్చే బుధవారం నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని జలదంకి మండలం నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పరిచయ కార్యక్రమాన్ని కొనసాగించారు.

చంద్రబాబు, పవన్ కుయుక్తులు

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అసూయతో ప్రతిపక్షనేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలం తురిమెర్ల గ్రామంలో శనివారం జరిగిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషితోనే ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వస్తున్నాయని, 2022లో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 18 శాతం రాష్ట్రానికే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేందుకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. రామాయపట్నం పోర్టుతోపాటు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు 2024లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకువస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అనిల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బాలకార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్ అప్పారావు

నెల్లూరు(టౌన్): ఆంధ్రప్రదేశ్‌ను బాలకార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు పేర్కొన్నారు. నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణపై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి ఈ నెలలో ఇప్పటికి 23 కేసులు నమోదు చేశారన్నారు. ప్రధానంగా బాలలతో పనులు చేయించుకుంటున్న వివిధ సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, పరిశ్రమలను తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించి ఆ సంస్థలపై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైల్వేస్టేషన్లు, బస్టాండుల్లో కనిపించే పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌కు వెళ్లేలా చొరవ చూపాలన్నారు. అక్రమ బాలల రవాణా, మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీసుశాఖ అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో కార్మికశాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వరరావు, సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ మాధవి, పీడీ సౌజన్య, బాలల సంరక్షణ అధికారి సురేష్, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాక్షి మీడియా గ్రూప్ , ఆర్.సి ఎగ్జామ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో

గ్రూప్–2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

- టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రామాణిక స్టడీ మెటీరియల్

సాక్షి ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఎత్తున గ్రూప్–2 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. దాదాపు 1000 వరకు గ్రూప్–2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో.. గ్రామీణ విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్(www.sakshieducation.com) రాష్ట్రంలోని ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ ఆర్.సి ఎగ్జామ్స్ కలిసి జూలై 1వ తేదీ (శనివారం) ఉదయం 09:00 నుంచి 12:30 వరకు నెల్లూరులోని దేవిశెట్టి స్వాములు రాజేశ్వరి కల్యాణ మండపం, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సోమశేఖరపురం నందు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీపరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికి తెల్సిందే.

లెజండరీ ఫ్యాకల్టీతో..

ఈ అవగాహన సదస్సుకు రాష్ట్రంలోనే లెజండరీ ఫ్యాకల్టీలైన బి.కృష్ణారెడ్డి (పాలిటీ), అబ్దుల్ కరీం (హిస్టరీ), సి.హరికృష్ణ (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఎండీ పాషా (ఎకానమీ), ప్రొ. చింతా గణేష్ (సోషియాలజీ), మట్టపల్లి రాఘవేంద్ర(కరెంట్అఫైర్స్), శంకర్ రెడ్డి(మెంటల్ ఎబిలిటీ), జల్లు సద్గుణరావు (జాగ్రఫీ) లాంటి లెజండరీ ఫ్యాకల్టీలు హాజరుకానున్నారు. అవగాహన సదస్సుతో పాటు.. అదే రోజు టాలెంట్ టెస్ట్ నిర్వహించి జిల్లాలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రామాణిక స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నారు. త్వరలోనే వెయ్యికి పైగా గ్రూప్ 2 ఉద్యోగాలకు నోటిఫికేషన్ రానుండటం.. దీనికి తోడు గ్రూప్–2కు కొత్త సిలబస్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఈ అవగాహన సదస్సులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. అవగాహన సదస్సు, టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యే విద్యార్థులు ముందుగా 8985094499 ఫోన్ నెంబర్‌కు తమ పేరు, ఫోన్ నెంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపాలి.

అవగాహన సదస్సు తేదీ :
జూలై 1, 2023 (శనివారం)

వేదిక:
దేవిశెట్టి స్వాములు రాజేశ్వరి కల్యాణ మండపం, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సోమశేఖరపురం, నెల్లూరు

సమయం :
ఉదయం 09:00 నుంచి 12:30 వరకు

వివరాలకు పంపాల్సిన ఫోన్ నంబర్: 8985094499

లాభాల బాటలో డీసీసీబీలు



ఏపీ ఆప్కాబ్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

- రూ.41 కోట్ల లాభాల్లో ఆప్కాబ్
- ఏపీ ఆప్కాబ్ చైర్‌పర్సన్ ఝాన్సీరాణి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డి సలహాలతో రాష్ట్రంలోని కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీలు) లాభాల బాటలో పయనిస్తున్నాయని ఏపీ ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి పేర్కొన్నారు. నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న డీసీసీబీలో శనివారం నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏపీసీబీఈఏ), వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఆప్కాబ్, మ్యాక్స్‌ల సాయంతో నెల్లూరు డీసీసీబీ లాభాల బాటలో పయనిస్తూ ఖాతాదారులకు ఈ ఏడాది 6 శాతం డివిడెండ్లు ఇచ్చే స్థాయికి రావడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఆప్కాబ్ కూడా రూ.36,000 కోట్ల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ రూ.41 కోట్ల ఆదాయం సాధించిందని తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులకు త్వరలో పేటీఎం, గూగుల్‌పే లాంటి సేవలు కూడా అందుబాటులో తీసుకురానున్నట్లు తెలిపారు. డీసీసీబీ ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ డాక్టర్ శంకర్‌బాబు, జనరల్ మేనేజర్ సరిత, అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాలాజీ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, చీఫ్ అడ్వయిజర్ శ్యాంప్రసాద్, రమణకుమార్, రాష్ట్ర సెక్రటరీలు మురళీకృష్ణారెడ్డి, కుమార్‌పాల్ అదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నిర్వహించిన వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నికల్లో చీఫ్ అడ్వయిజర్లుగా శ్రీహరిబాబు, శివ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గౌస్‌బాషా, ప్రెసిడెంట్‌గా సుష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీగా హరి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా సాజిదా, జాయింట్ సెక్రటరీగా నళినీకుమారి, ట్రెజరర్‌గా గురునాథం, మహిళా సెక్రటరీగా గాయత్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

లలితా జ్యువెలరీ షోరూం ప్రారంభం



నెల్లూరులో జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి. చిత్రంలో వేమిరెడ్డి, ఆదాల, కిరణ్‌కుమార్, రూప్‌కుమార్ యాదవ్, ద్వారకానాథ్ తదితరులు

నెల్లూరు(బృందావనం): స్వర్ణాభరణాల విక్రయాల్లో గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెలరీ 50వ షోరూం నెల్లూరు నగరంలోని మినీబైపాస్ రోడ్డులో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో మూడో షోరూంను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లలితా జ్యువెలరీ అధినేత నెల్లూరీయుడైన డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ 50వ షోరూంను ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎంపీ ఆదాల మాట్లాడుతూ లలితా జ్యువెలరీని కిరణ్‌కుమార్ భారతదేశమంతా విస్తరించాలన్నారు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన నెల్లూరుతోపాటు సూళ్లూరుపేట, గూడూరుల్లో శనివారం షోరూంలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గూడూరు పట్టణంలో 49వ షోరూంను గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, సూళ్లూరుపేటలో 48వ షోరూంను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ప్రారంభించారు.

జొన్నవాడలో శాస్త్రోక్తంగా మండల దీక్ష పూజ



పూజలో పాల్గొన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

- పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో శనివారం మహా కుంభాభిషేక మహోత్సవ మండల దీక్ష పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొలాన్ రాజారెడ్డి, పూజిత దంపతులు పాల్గొనగా వారిని శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, ఈఓ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, పాలకమండలి సభ్యులు నందకుమార్, పద్మ, కామేశ్వరమ్మ, శివకుమార్, శశిశేఖర్‌శర్మ పాల్గొన్నారు.

పేదలకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

కోవూరు (విడవలూరు): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు అండగా ఉందని, వారి కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడవలూరు మండల కేంద్రంలోని సచివాయం-2 పరిధిలో ఉన్న ప్రాంతాలను శనివారం ఆయన సందర్శించారు. ఇప్పటి వరకు 69 సచివాలయాల పరిధిలో 80,613 గడపలు తిరిగారు. సచివాలయాల పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం రూ.20 లక్షలను తక్షణమే మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. సచివాలయం-2 పరిధిలో దళితవాడ, రామాలయం వీధి, పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలకు రూ.15 లక్షలు మంజూరు చేశారు. అనంతరం సమీపంలో ఉన్న అంగనవాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులతో ముచ్చటించారు.



అంగన్‌వాడీ చిన్నారులతో ఎమ్మెల్యే ప్రసన్న

ముగ్గురు ఘరానా దొంగల అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివాజీరాజు

- రూ.13.80 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

నెల్లూరు(క్రైమ్): తాళాలు వేసిన ఇళ్లు, దుకాణాలు లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తులైన ముగ్గురు ఘరానా దొంగలను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో సీసీఎస్ డీఎస్పీ ఎ.శివాజీరాజు వివరాలను వెల్లడించారు. ముత్తుకూరు మండలం బ్రహ్మదేవి గ్రామానికి చెందిన సస్పెక్ట్ షీటర్ షేక్ గౌస్‌బాషా అలియాస్ గుడ్డి గౌస్, నెల్లూరు రూరల్ మండలం కొత్తకాలువకు చెందిన సస్పెక్ట్ షీటర్ ఎల్.రాంబాబు, ప్రకాశం జిల్లా మార్కాపురం పాశం వారి వీధికి చెందిన రౌడీషీటర్ ఆర్.తిరుపతయ్యకు జైల్లో పరిచయమైంది. బృందంగా ఏర్పడి జిల్లాలోని కొడవలూరు, నెల్లూరు రూరల్, కావలి రూరల్, ప్రకాశం జిల్లా మార్కాపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలతో సీసీఎస్ డీఎస్పీ, సీసీఎస్, కావలి రూరల్ ఇన్‌స్పెక్టర్లు బి.రమేష్ బాబు, ఎం.రాజేష్ తమ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలించారు. శనివారం వారిని కావలి రూరల్ మండలం ముసునూరు గ్రామం వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా ఐదు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. వారి నుంచి రూ.13.80 లక్షల విలువ చేసే సుమారు 3 కేజీల వెండి, సుమారు 35 సవర్ల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

మతిస్థిమితం లేని మహిళపై లైంగికదాడి

వెంకటాచలం: మతిస్థిమితం లేని మహిళ (40)పై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని కసుమూరు దర్గా ప్రాంగణంలో ఈనెల 22 తేదీ రాత్రి జరగ్గా శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. కనుపూరు గ్రామానికి చెందిన వివాహితకు కొన్నినెలల నుంచి మతిస్థిమితం సరిగ్గా లేదు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కసుమూరు మస్తాన్‌వలీ దర్గా వద్దకు తరచూ తీసుకెళ్తున్నారు. 22వ తేదీ రాత్రి ఆ మహిళ దర్గా ప్రాంగణంలో నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన కాలేషా ఆమెపై దాడి చేసి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెకు మూడు పిల్లల జననం



వింజమూరు (ఉదయగిరి): వింజమూరు మండలం తమిదపాడుకు చెందిన యజమాని పోటు రమేష్‌కు గొర్రెలున్నాయి. వాటిలో ఒకదానికి శనివారం మూడు పిల్లలు పుట్టాయి. దీనిపై మండల పశువైద్యాధికారి కొమ్మి కోటేశ్వరరావు మాట్లాడుతూ జన్యు లోపం కారణంగా ఇలా జరుగుతుందన్నారు. అండం మూడు భాగాలుగా విడిపోవడంతో మూడు పిండాలు వృద్ధి చెందినట్లు చెప్పారు. ఇది చాలా అరుదైన ఘటన అని వెల్లడించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 155
లేయర్ (లైవ్)	: 108
బ్రాయిలర్ చికెన్	: 262
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 292
లేయర్ చికెన్	: 184

నిమ్మ ధరలు

పొదలకూరు (కిలో)

పెద్దవి	: రూ. 30
సన్నవి	: రూ. 18
పండ్లు	: రూ. 5

డిగ్రీ పరీక్షల్లో 8 మంది డిబార్

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శనివారం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో 8 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్.ప్రభాకర్ తెలిపారు. ఉదయం నిర్వహించిన నాలుగో సెమిస్టర్ ఎగ్జామ్‌కు 5,584 మంది విద్యార్థులకు గానూ 5,187 మంది హాజరయ్యారని, వివిధ కేంద్రాల్లో ఆరుగురిని డిబార్ చేసినట్లు వెల్లడించారు. మధ్యాహ్నం నిర్వహించిన ఆరో సెమిస్టర్ పరీక్షకు 921 మందికి గానూ 846 మంది హాజరయ్యారని, ఇద్దరిని డిబార్ చేసినట్లు తెలియజేశారు.

27న జాబ్‌మేళా

నెల్లూరు(మినీబైపాస్): నెల్లూరులోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 27వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయ్‌మెంట్ అధికారి కేవీ రామాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్, సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా ఈ మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. హీరో మోటో కార్పొరేషన్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, భారత్ ఎఫ్ఐహెచ్ లిమిటెడ్, యాక్ట్ ఫైబర్ నెట్ కంపెనీల్లో ఉద్యోగాలకు మేళా ఏర్పాటు చేశారని తెలియజేశారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

CHANGE OF NAME

I, PATHAN ZAKIRA BEGUM, W/o. PATHAN JALEEL KHAN (Old Name) has changed my name to PATHAN ZAKEERA BEGUM (New Name), Resident of 20-1-320, Bombay Palace Residency, C.A.M. High School Road, Mulapeta, Nellore, Sri Potti Sri Ramulu Nellore Distrct, Andhra Pradesh - 524003.

EDUCATION

- 10th / Inter Failed (Dont worry) Complete in Short Period and Join for Further Studies in 2023-2024, and Also complete Degree in Short Period, Pass Guarantee Guidence. Ph : 90599 10102 [V- 1963]
- VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counseling, Job Opportunities, Etc. Ph: 93475 62708 [V- 794570]

DIRECT FINAL YEAR

- Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4390]

HOME TUTIONS

- I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్దే/ మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IT & NEET అకాడమి. సంప్ర॥ 9963518004 [G-7167]

REAL ESTATE

- 7.50 లక్షల నుండి 12.50 లక్షల వరకు నుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 99630 01803. [N-1189481]
- స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, RK, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొన/ అమ్మబడును. సెల్: 98494 89529. [NA-5679]
- నెల్లూరు, వేదాయపాలెం, MG నగర్ పీవర్స్ కాలనీలో 24 అం॥ స్థలంలో 30 అం॥ కట్టుబడి గల ఇల్లు & ఆటోనగర్, GT రోడ్‌కు దగ్గరలో 12 1/2 అం॥ షాపు అమ్మబడును. సెల్: 9849734466. [NA-5709]
- నెల్లూరు వెంకటాచలం హైవేకి నుడ అప్రూవల్ వెంచర్ నందు 50 శాతం కట్టిన వారికి స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. 36 నెలలు. 22వేలు EMI కలదు. బ్యాంక్ లోన్ కలదు. 89198 65981. [NA-10831]
- హైదరాబాద్, రంగారెడ్డి, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: 9533363535, 6304058884 [H-189252]

FLAT FOR SALE

- Newly Constructed 2BHK Flats Sale Iskon City, Nellore Loan facility. Ready to move Owner. Ph: 8142961601. [WB-13227]
- Sale 2BHK Skyline Towers, 1003 sqft, 5 ankanas, Car Parking, Muthukur Road Nellore 6281776921 [WB-13586]
- పాత వేదాయపాళెంలో సెమి ఇండిపెండెంట్ అపార్ట్‌మెంట్ 14 అం॥కట్టుబడి, 1000sft, 2BHK ఫ్లాట్ అమ్మకం. మార్బుల్ ఫ్లోర్, లిఫ్ట్, తూర్పు వాకిలి, లోను వసతి కలదు. 94444 43590. [NA-22220]
- డా॥ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిర మనార్ అపార్ట్‌మెంట్, 3BHK III B.C. ఇండేన్ గ్యాస్ లైన్, Opp: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. నో బ్రోకర్స్. సంప్ర: 93910 24035 [L-799239]
- నెల్లూరు పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్‌లో సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructons వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ Ready for Occupation 3BHK, 2 BHK Flats Sales కు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94402 76429, 72076 10944. [NA-22224]
- మాగుంట లేఔట్ మెయిన్ రోడ్డుకు ఆనుకొని కెనరా బ్యాంకు సమీపమున దీక్షిత టవర్స్ 3వ ఫ్లోర్‌లో వాస్తు గాలి వెలుతురు కలిగి అన్ని అవసరములు అందుబాటులో గల 1270 చ॥అ॥ పశ్చిమ వాకిలి గల 2 బెడ్‌రూమ్‌ల తూర్పు యిల్లు అమ్మబడును. 99491 61555. [NA-5716]
- నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989. [NA-22257]

HOUS FOR SALE

- నెల్లూరు రైల్వేస్టేషన్‌కు 8కి.మీ. దూరంలో నరుకూరు సెంటర్‌కు అతి సమీపంలో 22 అం॥ స్థలంలో 13 అం॥ ఇల్లు కట్టి 35 లక్షలకే అమ్మబడును. 62814 11178, 91214 52347. [NA-5717]
- హరనాథపురంలోని సిల్వర్‌హోక్స్ స్కూలు దగ్గర గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్న 2BHK న్యూ హౌస్ with కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. 99890 60890, 76608 34505. [NA-22258]
- నెల్లూరు ఫత్తేఖాన్‌పేట పెండెం వారి వీధిలో W-23-1-69 క్రింది 3రూములు, పైన 2 రూములు గల 7 1/2 అం॥ల మిద్దె ఇల్లు అమ్మబడును. సంప్ర : 95154 76145. [NA-22219]
- కొత్త ఇల్లు అమ్మకం: 35 అం॥ స్థలంలో 14.5 అం॥ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు 7.5 అం॥ కార్ పార్కింగ్ రెండు షాపులు మొత్తంగా అమ్మబడును. ఓంనగర్, ముత్తుకూరు. 8008361704. [NA-5700]

(Property - continued)

- నెల్లూరు - మైపాడురోడ్డు మెయిన్ రోడ్డుకి 22 అం॥ స్థలం, 18 అం॥ కట్టుబడి ఇల్లు కట్టించి ఇవ్వబడును. రేటు : 39.9 లక్షలు. నివాసయోగ్యం ప్రశాంత వాతావరణం. సెల్ : 63004 37419 [NA-22239]
- నెల్లూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ ఎదురుగా మెయిన్ రోడ్డుకు దగ్గరలో రెవెన్యూ కాలనీలో 33 అం॥ల స్థలంలో 45 అం॥ల కట్టుబడి గల 3 అంతస్థుల ఉత్తరం వాకిలి మరియు పడమర రెండు వైపులా రోడ్డు గల ఇల్లు అమ్మకమునకు కలదు. ధర: 2.28 కోట్లు. వివరాలకు సంప్ర: 94402 75339. [NA-5721]

LAND FOR SALE

- పొదలకూరు RTC బస్టాండు నుండి 5km పార్లపల్లి Village మెయిన్ రోడ్డునకు 5 1/2 ఎకరముల Commercial పొలము With fencing అమ్మబడును. సెల్: 93989 13238. [NA-5715]
- ఆమంచర్లకు 5km దూరంలో మామిడి, మహాగని మొక్కలతో 2 బోర్లు, 3 షెడ్లు, 3 ప్రక్కల ఫెన్సింగ్, డ్రిప్ సిస్టమ్‌తో పూర్తిగా డెవలప్‌మెంట్ చేసిన ఒరిజినల్ పట్టా 10 ఎకరాల పొలం అమ్మబడును. ఎకరా 17 లక్షలు. 94417 86275. [N-785347]
- 5 Acres. 2 Side B-T. Road Opp. Irlapadu, Grama Sachivalayam, Marripadu Mandal, Nellore (Dt). Clear Title, 100% Vasthu, Full Water Somasila high level Canal near 2 km to land very usefull for venture Function Hall, School, Godown, Garden. Contact Genuine Parties only Call: 99082 00874, 94913 40109. [N-1189561]

PLOT FOR SALE

- హరనాథపురం దగ్గర అగ్రికల్చర్ ఆఫీసు ప్రక్కన శ్రీ లక్ష్మీ సాయి అవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 30 అం॥, 25 అం॥, 15 అం॥ ప్లాట్లు అమ్మబడును. 63028 44319, 98497 99042. [NA-22221]
- ధర్మవీర్ Opp. GRR. NH తల్పగిరి, పుష్పగిరి శ్రీ సాయి బృందావనం, నారాయణరెడ్డిపేట నందు ప్లాట్స్ కలవు. వివరాలకు సంప్రదించండి. డైరెక్ట్ ఓనర్ : 98854 89488. [N-1189560]
- బుజబుజనెల్లూరు,చెముడుగుంట,కాకుటూరు, మహావీర్, కృష్ణవేణి, కామాక్షి మొదలగు అన్ని లేఅవుట్‌ల నందు ప్లాట్లు స్పాట్ క్యాష్ పద్ధతిలో ప్లాట్లు కొనబడును. సెల్: 88866 71444. [NA-5702]
- నెల్లూరుహరనాథపురం,నాగసాయి మందిరం దగ్గర 36 అంకణముల తూర్పు ఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. అంకణం రేటు: 2,50,000/-. సంప్ర : 98495 58484. [NA-148]
- నేషనల్ హైవేలో మాగుంట ఎక్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ (పాత బాలాజీ స్టీల్స్) లో 100 అంకణముల స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. డైరెక్ట్ పార్టీలు సంప్ర: 91777 51401. [NA-141]
- నెల్లూరు నుండి 9km దూరంలో జగదేవిపేట నందు మెయిన్‌రోడ్డుకి 36 అం॥ స్థలం 6 అం॥ ఫాంహౌస్ with స్విమ్మింగ్‌పూల్, ప్లే ఏరియా వసతులతో స్థలం అమ్మబడును. 70362 31356. [NA-22240]
- నెల్లూరు, పొదలకూరు రోడ్డు, కావేరి నగర్, అంజనీ గార్డెన్స్ నందు తూర్పు ఫేసింగ్ ప్లాట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 94408 25851, 99593 38039. [NA-10807]
- నెల్లూరు, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, సాయిబాబా గుడి దగ్గర 100 అంకణముల ప్లాటు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99664 45292, 63006 25747. [NA-10824]
- నెల్లూరు - కొవ్వూరులో ఆర్ & బి గెస్ట్ హౌస్ ఎదురుగా కాంతి నగర్ 5వ రోడ్ లో 80 సెంట్లు స్థలము, అన్ని వసతులు గల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 63028 93957 [P- 1233584]

SHOP FOR SALE

- నెల్లూరు అవారివీధిలో డోర్ నెం: 18/6/34 షాపు అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి: 89777 89111, 88851 97250. [N-785348]
- నెల్లూరు పెద్దబజార్ నందు 10 అంకణముల షాపు అమ్మబడును. పాత 1 టౌన్ పోలీసు స్టేషన్ ఎదురు లైన్. వివరాలకు సంప్రదించండి సెల్: 88387 10428, 98842 01958. [NA-5182]
- బుచ్చిరెడ్డిపాళెం బజారు వీధిలోని మెయిన్ రోడ్డులో తూర్పు ఫేస్ గల 19 1/2 అంకణాల కమర్షియల్ షాపు, మరియు 3 ఇండ్లు కలిపి అమ్మబడును. 98664 35396, 96037 90079. [NA-5180]

TO-LET

- Fully Furnished 1250 Sqft Space available for Rent in Brundavanam, Nellore Suitable for Clinics / Office. Contact 99593 66677, 80749 91375. [NA-1594]
- single Room with attached bath room fully Furnished AC/TV/Cot available for Rent 6000 per month. Near Brundavanam, Nellore. Further Details Contact 80749 91375, 99593 66677. [NA-1595]
- నెల్లూరు రమేష్‌రెడి నగర్ మెయిన్‌రోడ్డుకు దగ్గర 4 అంతస్థుల బిల్డింగ్ (10300 sft) హాస్పిటల్స్‌కు, అన్ని కమర్షియల్స్‌కు బాడుగకు కలదు. 83095 94994, 0861-2300666. [N-785343]
- నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా హోటల్స్, సూపర్‌మార్కెట్, బొటిక్స్, షోరూమ్‌లకు అనుకూలంగా గ్రౌండ్‌ఫ్లోర్ + ఫస్ట్‌ఫ్లోర్ గల బిల్డింగ్ బాడుగకు కలదు. 97039 01444. [NA-146]
- నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని GVRR కాలేజ్ దగ్గర 4000 చ॥అ॥ల షెడ్డు మరియు RTO ఆఫీసు దగ్గర 1500 చ॥అ॥ ల షెడ్డు బాడుగకు కలదు. సెల్: 91601 00001. [N-785346]

TO-LET

నెల్లూరు, విజయమహల్ గేట్ వద్ద హాస్టల్స్, హాస్పిటల్స్, స్కూల్స్ మరియు కాలేజీలకు అనుకూలంగా లిఫ్ట్ మరియు టాయిలెట్స్ సౌకర్యం కలిగి 5 అంతస్తులతో, 15250 Sft. వైశాల్యం గల విశాలమైన భవనము బాడుగకు ఇవ్వబడును.
డి.వెంకట్రామిరెడ్డి : 72072 16520

- 3BHK 2పోర్షన్లు కమర్షియల్/ రెసిడెన్షియల్‌కై అన్ని వసతులతో అద్దెకు, సుబేదార్‌పేట్ అనురాధ స్పోర్ట్స్ దగ్గర, నెల్లూరుటౌన్ నందు కలదు. సంప్ర: 9949912918. [H-793483]

SERVICES

- బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5167]

BUSINESS OFFER

- India's most trusted Group's TATA AIA Life Insurance Offering Business Opportunity without Investment. Further Details Contact : 90141 43132 [NA-1580]
- RO ప్యూరిఫైయర్ బాడీ మ్యానిఫ్యాక్చరర్‌కు టెక్నికల్, సేల్స్ & సర్వీస్, హ్యాండిల్ చేయగల పార్ట్‌నర్ కావలెను. నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. సెల్: 93967 60702. [NA-1589]
- శ్రీ గాయత్రి మిని గీజర్స్ (5 sec.లో వేడి నీళ్ళు) సేల్స్ చేయుటకు డీలర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం. సంప్ర. సెల్ : 96663 32323, 95506 92836. [M-1221206]

MARRIAGE SERVICES

- రెడ్డివివాహాలకు మంచిసర్వీస్‌తో సకాలంలో మీకు తగిన మ్యాచ్ శ్రద్ధతో సెట్‌చేసే మీఆత్మీయ నేస్తం రెడ్డి మ్యారేజెస్. 1st, 2nd, ఆలస్య వివాహ మ్యాచెస్ .రిజిస్ట్రేషన్ కోసం వాట్సాప్ : 6304826162. [HA-10800]

OLD AGE HOME

- RMR వృద్ధుల ఆశ్రమం : వృద్ధాప్యం, పక్షవాతం, మంచాన ఉన్న వారికి ఆరోగ్య సేవలతో పర్సనల్ కేర్ తీసుకొనబడును. వేదాయపాళెం, నెల్లూరు. సంప్ర: 98495 73381, 86391 66581. [NA-150]
- KSRఓల్డ్ ఏజ్ హోం.నేనుK.S.రెడ్డి,రిటైర్డ్ రైల్వేస్ వారుబాధలోఉండు ఫ్రీ/ఫులుKSRకాంప్లెక్స్ లో రూమ్స్‌కు,భోజనంకు నెలకురూ.8000 కలదు. &A/c రూంలు కలవు, తిరుపతి, 9182307077. [T-774085]

RHEUMATOLOGY

- డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1593]

TOURS & TRAVELS

- 1.కర్ణాటక,గోవాయాత్ర.9.7.23తేది, 10 రోజులు, టికెట్ 16000/-, 2.కేరళ యాత్ర, 9.8.23తేది, 6 రోజులు, టికెట్ 9999/-. (Ac బస్సు, రూం, భోజనం). కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-22223]

WANTED

- Wanted Female Tele Callers for Marketings Purpose work from home only Attractive Benefits. Cont: 8639774770 [NA-139]
- Wanted Telecallers, Sales Executives & Surveyors. Fixed Salary Rs.15,000/-. Contact : 91828 26279, 73825 00035. [N-1189318]
- Wanted Pre Primary Teachers and up to 7th Class Maths & Science Teachers. Contact : Vidya Vikas E.M.H.S, Neelagiri Sangam, NLR-3. Cell : 94929 34271. [N-785349]
- Wanted Lady Teachers for Pre Primary, SpokenEnglish, Residential Maths/ Science (1to7) PET Teachers & Wardens. Sankar School,USPet. 94416 85767, 94935 13489. [NA-22245]
- Wanted Teachers English for Primary Physics for 6th to 9th. Contact: Sri Medha English Medium School, Pedda Bazaar, Nellore. Cell : 93980 19296. [NA-22260]
- Wanted Teahcer's to Teach Play class and 1st to 5th Hindi. Experience, English Fluency is must. Noah's E.M School, Podalakur Road, NLR. 91105 02560. [NA-2512]
- Wanted English, Maths, Hindi Teachers for Primary & Music Teacher to work in a school at Vedayapalem, NLR 4. Contact : 99638 26419. [NA-5720]
- Wanted Primary Class Teachers Freshers / Experienced. Contact: NMS EM School, 9th Street, Pragathi Nagar, Nellore. Cell:83418 97922, 87900 67880. [NA-5723]
- Wanted 2 Teachers (F) for PS & 1 HS English Teacher with min 2 years Exp. SMMI EMH School. Venkateswara puram. Contact : 93923 31472. [NA-11465]
- Wanted Experienced, Qualified Teachers to Teach Biology and Mathematics for VIII to X Classes. Contact Immediately. Contact : Silpa School. Cell : 9441901135 [NA-5708]
- Job Vacancy. TIK PVT LTD. Age:18 to 45 Yrs, Qul: 10th to Any Degree, Salary: 18,000 to 25,000/- Contact Cell: 8712008071. [T-774185]
- Wanted Teachers to Teach Telugu, English, Social For High School & Primary Maths. We provide Accomodation. SRMD BVN, Ravur. Further Details Contact : 96184 52123. [NA-22261]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయడం కొరకు అనుభవం కలిగిన లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10000/- ఆపైన ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్.63027 58867. [NA-10806]
- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ మదర్ ల్యాండ్ డెవలపర్స్‌లో కనీసం 1-2 సం॥ అనుభవం కల్గిన సివిల్ సూపర్ వైజర్స్ & సివిల్ ఇంజనీర్స్ కావలెను.Ph. 7995422204, 7995422202 [NA-22234]
- కావలిలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Cont : 8328281861 [N-1189535]
- MS Pest Control లో పని చేయుటకు యువకులు కావలెను. జీతం: 10,000/-. వివరాలకు సంప్రదించండి : 77994 00001. [NA-11466]
- తెలుగు, ఇంగ్లీషు Fast గా టైపు చేయగల DTP కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 94924 65627. [NA-5183]
- మా సంస్థ నందు పని చేయుటకు Degree/ MBA Fr/Exp కలిగిన Marketing Executives & Experience Civil Engineers కావలెను. వివరాలకు సంప్రదించండి: 97047 14178. [N-785262]
- వ్యవసాయ ఉత్పాదనాలు మార్కెటింగ్ చేయుటకు ప్రతి మండలానికి ఒక్క వ్యక్తి చొప్పున కావలెను. జీతం: 20వేలు (TA+DA), విద్యార్హత: 10th to డిగ్రీ. సెల్: 83108 61934. [N-785263]
- మా ఆఫీసు నందు పని చేయుటకు టెలికాలర్స్, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన ఆఫీస్ ఇన్‌చార్జ్, ప్యాకింగ్ చేయుటకు లేడీస్ కావలెను. సంప్ర: 76590 40542, 77020 59138. [NA-10332]
- డ్రైవర్ : నెల్లూరు సిటీలోని ఆటో మొబైల్స్ హోల్‌సేల్ షాపుకు Dost వాహనానికి లైసెన్స్ గల డ్రైవర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99851 57449, 94405 89300. [NA-2511]
- షాపు నందు పని చేయుటకు ఫిట్టింగ్ బాయ్ కావలెను. వయస్సు : 25 సంవత్సరాల లోపు, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. సెల్: 80741 62355, 97045 59040. [NA-22262]
- ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా, డ్రైవర్లు కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం, 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-22263]
- కోవూరు బుజబుజ నెల్లూరు పరిసర ప్రాంతాల్లో ప్రముఖ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. వివరాలకు సంప్రదించండి: 99484 25418. [N-1231431]
- B.B.R Oil Filling Station, మూలపేట, నెల్లూరు భారత్ పెట్రోల్ బంకు నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. జీతం: 20,000/- సం॥ 9866906803 [N-1189429]
- కావలి నలంద E.M. హైస్కూలు నందు పనిచేయుటకు వార్డెన్లు కావలెను. అర్హత : 10th / ఇంటర్. జీతం : 10వేలు, ఉచిత భోజన వసతి కల్పించబడును. 8790027909, 9493914693 [N-1189536]
- మీడియా సంస్థ నందు పనిచేయుటకు ఇంగ్లీష్ బాషా తెలిసిన యువతులు, మహిళలు కావలెను. జీతం : 15000/-, ఇన్సెంటీవ్ కలదు. 8519823999, 9182663676. [N-785345]
- మా హాస్పిటల్ నందు పనిచేయుటకు BAMS మరియు BHMS డాక్టర్స్, ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ కావలెను. పొగతోట, నెల్లూరు. సంప్రదించండి. 9121282909 [N-1189428]
- ప్రగతినగర్ 8వ వీధి, మెయిన్ రోడ్డు, Med Plus మందుల షాపు వెనుక క్రింద మరియు పైన యిండ్లు బాడుగకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 90301 56768. [N-785337]
- నెల్లూరు పొగతోటలోని ఇందిర దంత వైద్యశాలలో పని చేయుటకు లేడి స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వివరాలకు సంప్రదించండి. సెల్.99853 86007, 0861-2330007. [N-785342]
- స్టేట్ బ్యాంక్ గ్రూప్ నందు పనిచేయుటకు ఉద్యోగ - ఉపాధి అవకాశములు కొరకు మండలాల వారీగా (M/F) కావలెను. (పార్ట్ / ఫుల్ టైం) సంప్ర॥9676864933 [NA-5707]
- రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పని చేయుటకు కొంత కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన స్త్రీ కావలెను. జీతం:10వేలు.అంజలి రియల్ఎస్టేట్స్, విజయమహల్ గేట్ సెంటర్, NLR. 72070 00444. [NA-22259]
- ముత్తూట్ ఫైనాన్స్ నెల్లూరు నందు పని చేయుటకు లేడి టెలికాలర్స్ మరియు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 98494 99625. [NA-22205]
- Walk in Interview. Sai Marine Exports pvt ltdనెల్లూరు,నారాయణరెడ్డిపేటవద్దపనిచేయుటకు అడ్మిన్,HR, ప్రొడక్షన్ సూపర్‌వైజర్స్, రిఫ్రిజిరేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్ కావలెను. నేరుగా సంప్ర॥ [NA-22249]
- నెల్లూరు సంతపేటలోని ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు వాటర్ క్యాన్లు డెలివరి చేయుటకు ఆటో డ్రైవర్లు ఇద్దరు (జీతం.18000) & హెల్పర్లు (జీతం.12,000) కావలెను. సం॥.8328666341 [NA-5714]
- నెల్లూరులోని ప్రముఖ షోరూమ్‌లో పని చేయుటకు 10, ఇంటర్, డిగ్రీ చదివిన యువతీ యువకులు కావలెను. ఫోటోషాప్ అనుభవం లేకున్నా శిక్షణ ఇచ్చి ఉద్యోగం. 93471 17849. [NA-11470]
- నెల్లూరు టౌన్ నందు మ్యారేజ్ బ్యూరోలో ఆఫీసు స్టాఫ్‌గా పనిచేయుటకు వివాహిత మహిళలు కావలయును 10 వ తరగతికి పైన చదివి వుండాలి ఇంగ్లీషు చదువుట రాయుట వచ్చి వుండాలి. 9491219494 [NA-22235]
- నెల్లూరు, మాగుంట లేఔట్‌లోని క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్ & శానిటరీ వేర్ షోరూంలో పనిచేయుటకు డిగ్రీ / బి.టెక్ / MBA అర్హత కలిగిన సేల్స్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. 6301281399, 9491271139 [NA-22242]
- మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయుటకు మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారు కావలెను. Mega Group Manpower & Security. Cell : 70326 10569, 70931 25169. [NA-5711]
- ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో Onrole Jobs కలవు. ఆకర్షనీయమైన జీతం. Qua: ఏదైనా డిగ్రీ. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 9440351657 [T-1148678]
- ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ నెల్లూరు, విజయవాడ, వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. అర్హత8th-10th,ITI, ఇంటర్, శాలరీ : 10k-15k. 6300950372, 9115456456 [G-785777]
- తిరుమల, తిరుపతి నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు Attender, House Keeping Supervisor,House keeping Staff, Electricians అర్జెంట్‌గా కావలెను. 9000775715. [T-4383]
- కొండవీడు ENT హాస్పిటల్స్ నందు ఆడియోలాజిస్ట్(B.Sc, M.Sc) కావలెను. అడ్రస్: నరసరావుపేట, పల్నాడు డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్స్: 9440758731, 7981546446 [G-754647]
- చెన్నై అనురస్ సోప్, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]
- గ్లోబల్ కంపెనీలో డిజిటల్‌గా వర్క్ చేస్తూ నెలకు 35,000/- వరకు సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు లేవు. సంప్ర : 79956 36002 [V- 797203]
- ప్రముఖ కాఫీ పరిశ్రమలో ప్యాకింగ్ చేయుటకు ఆడవారు & మగవారు, వంట మాస్టర్లు, డ్రైవర్లు , ఆఫీసు బాయ్స్, క్యాంటీన్ హెల్పర్స్. అర్జెంటుగా కావలెను. ✆ 92980 11777, 81427 61777. [B-786378]
- మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221323]
- నెల్లూరు జిల్లా సర్వేపల్లి దగ్గర పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్ కావలెను. 8 గంటల డ్యూటీ, జీతం: 13,300/- ESI+PF కలదు. 82470 20948, 63097 37301 [L-799238]
- బ్యాంక్‌లలో (ఆఫీస్ వర్క్స్) పర్మినెంట్‌గా Q: 10th- డిగ్రీ జీ॥ 26,000/- కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్స్ @Ph: 8332809093 [H-781446]
- నెల్లూరు పట్టణంలో అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ మరియు టెలికాలర్స్ అమ్మాయిలు కావలెను. జీతం: సెక్యూరిటీ 12,000/-, టెలికాలర్స్-13,000/-, Time: 9-5, ఆదివారం సెలవు. ఫోన్: 6300661014. [HA-249]
- నెలూరు టౌన్‌లో ఇంట్లోనే ఉంటూ ఇంటి పనులు చేయుటకు "ఆడ పనిమనిషి" కావలెను, వసతి ఇవ్వబడును. సంప్ర. ఫోన్ : 7075332799 [H-780880]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు కావలెను,ఆయా, వార్డ్ బాయ్స్,నర్సులు, వంటవారు, RMP Dr. Q:5th-Degree, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd ఫోన్ : 7995984445. [HA-340]
- ప్రముఖ ఎయిర్ కంప్రెస్సర్స్ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఇంజనీర్స్ మరియు సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 98481 13083, 77805 26322, Mail : coastguru@gmail.com [B-436]
- నెల్లూరు నగరములో కొండాయపాళెం (గంగోత్రి నగర్) వద్ద నిర్మించుచున్న అపార్ట్‌మెంటులో జరుగుచున్న Civil Works పర్యవేక్షించుటకు ఐదు సంవత్సరాల పైబడి అనుభవమున్న వారు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99663 77867, 63014 30789. [NA-22256]
- చిత్తూరు శ్రీ సిటీ నందు పనిచేయుటకు Supervisors మరియు ITI ట్రైనీస్ కావలెను. మంచి సాలరీ మరియు ESI, PFతో పాటు ఉత్తమ ఎదుగుదల అవకాశములుగల వాతావరణంలో పనిచేయుటకు సంప్రదించగలరు. ఫోన్ : 9030143545, 7799955402 [HA-248]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.